సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

మంగళవారం । 20 । మే । 2025



చీనీ టన్ను రూ.43 వేలు

అనంతపురం మార్కెట్‌యార్డులో సోమవారం టన్ను చీనీ గరిష్టంగా రూ.43 వేలు, కనిష్టంగా రూ.4 వేల ప్రకారం ధర పలికాయి.



'పది సప్లిమెంటరీ' ప్రారంభం

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. 34 కేంద్రాల్లో 1,135 మంది విద్యార్థులు పరీక్ష రాశారు.

8లో

గరిష్టం/కనిష్టం

34.7°/22.6°

వర్షాల ప్రభావంతో సోమవారం జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఉక్కపోత కొనసాగుతోంది. గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా గాలి వీచింది.

న్యూస్‌రీల్

పంచాయతీ నిధులు రూ.1.26 కోట్లు నొక్కేశారు

- ఇప్పుడు అభివృద్ధి చేయమంటే ఎలా చేసేది..?
- ఎంపీడీఓ రమణమూర్తి సంచలన వాఖ్యలు

చిలమత్తూరు: '' చిలమత్తూరు పంచాయతీ నిధులు రూ.1.26 కోట్లు కాజేశారు. సెప్టెంబర్‌లో రూ.6 లక్షలు డ్రా చేశారు. ఎందుకు ఖర్చు చేశారో కూడా తెలియదు. ఏం జరిగినా నన్నే అడుగుతారు.. తిన్నవాళ్లని ఎందుకు అడగరు. నిధులు లేవు..సమస్యలు ఎలా పరిష్కరించాలి. ఎనుపుగొడ్డు పూర్తిగా ఎండిపోయింది.. పిండితే ఇక రక్తమే వస్తుంది'' అంటూ చిలమత్తూరు ఎంపీడీఓ రమణమూర్తి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ వీడియో జిల్లాలో వైరల్‌గా మారింది.

సమస్య చెప్పుకుందామని వెళితే...

తుమ్మలకుంట గ్రామస్తులు సోమవారం చిలమత్తూరు ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చారు. తమ గ్రామంలో తాగునీరు, విద్యుత్ దీపాల సమస్యలున్నాయని, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా ఉన్నారని ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఎంపీడీఓ సమస్యలు పరిష్కరించేందుకు డబ్బుల్లేవంటూనే పంచాయతీలో జరిగిన అవినీతి గురించి ప్రస్తావించారు. దీంతో ఏం చేయాలో తెలియని గ్రామస్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా టీడీపీ నేత నందీశప్ప ఆధ్వర్యంలో జరిగిన పంచాయతీ నిధుల స్వాహా పర్వంపై గతంలోనే 'సాక్షి' కథనాలు ప్రచురించింది. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు డీఎల్‌పీఓ ఆధ్వర్యంలో విచారణ జరిపి పనులకు సంబంధించిన ఎంబుక్‌లను వెంట తీసుకువెళ్లారు. ఇప్పుడు ఎంపీడీఓ రమణమూర్తి చేసిన వ్యాఖ్యలతో పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు స్పష్టమవుతోంది.

బిల్ కలెక్టర్ గంగాధర్ సస్పెన్షన్

తలుపుల: ప్రజల నుంచి వసూలు చేసిన ఆస్తి పన్నుకు సంబంధించిన మొత్తాన్ని పంచాయతీ ఖాతాకు జమ చేయకుండా సొంతానికి వాడుకున్న తలుపుల మేజర్ పంచాయతీ బిల్ కలెక్టర్ గంగాధర్‌ను సస్పెండ్ చేస్తూ డీపీఓ సమత సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ నసీమా తెలిపారు. 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రజల నుంచి రూ.10 లక్షలకుపైబడి ఆస్తి పన్ను వసూలు చేసిన గంగాధర్... రూ 2.25 లక్షల మొత్తాన్ని సొంతానికి వాడుకున్నాడు. విషయం తెలుసుకున్న అధికారులు తొలుత షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అయినా గంగాధర్ స్పందించక పోవడంతో రెండో నోటీసు కూడా ఇచ్చారు. అయినప్పటికీ గంగాధర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం గంగాధర్‌ను సస్పెండ్ చేసినట్లు డీపీఓ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

రేపు డీఈఓ కార్యాలయ ముట్టడి

- టీచర్లు తరలిరావాలని

ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక పిలుపు

అనంతపురం ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ రంగ సమస్యలపై సోమవారం ఉన్నతాధికారులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ఈనెల 21న జిల్లాలో డీఈఓ కార్యాలయాన్ని ముట్టడి, 23న కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు వైఎస్సార్‌టీఏ ఎస్.నాగిరెడ్డి, ఆప్టా కె.వెకంటరత్నం పిలుపునిచ్చారు. విజయవాడలోని విద్యాభవన్‌లో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, సంచాలకులు విజయరామరాజుతో జరిపిన చర్చలు విఫలమయ్యాయన్నారు. దీంతో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టామన్నారు.

ప్రజాస్వామ్యానికి పాతర

- మండల పరిషత్ ఎన్నికల్లో నిబంధనలకు తూట్లు
- బలం లేకున్నా గాండ్లపెంట ఎంపీపీ టీడీపీ కైవసం
- కదిరి మున్సిపాలిటీలోనూ ఫిరాయింపు రాజకీయం
- సీట్లు లేకున్నా.. బెదిరింపులతో పదవులు దక్కించుకున్న టీడీపీ
- రామగిరి ఎంపీడీఓ కార్యాలయం వద్ద పోలీసుల అత్యుత్సాహం
- మహిళా అభ్యర్థి లేకపోవడంతో రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా





కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీషా



గాండ్లపెంట ఎంపీపీ గజ్జల సోమశేఖరరెడ్డి

సాక్షి, పుట్టపర్తి/గాండ్లపెంట/కదిరి టౌన్: అధికార మదంతో టీడీపీ నేతలు ప్రజాస్వామ్యానికి పాతర వేశారు. మండల పరిషత్ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి తమ పార్టీ తరపున ఒక్క ఎంపీటీసీ ఉన్నప్పటికీ బరిలో నిలిచి.. ప్రత్యర్థి పార్టీలోని సభ్యులను బెదిరించి ఓట్లు వేయించుకుని పీఠం కైవసం చేసుకున్నారు. ప్రలోభాలు, డబ్బులు, పదవులు ఆఫర్ చేసి.. వినకుంటే బెదిరించి తమ వైపు తిరిగేలా చేశారు. అక్రమ కేసులు, దాడుల భయం చూపి పార్టీ ఫిరాయించేలా చేసి.. ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పదవులను దక్కించుకున్నారు. అధికార మదంతో అధికారులను అడ్డు పెట్టుకుని మెజారిటీ లేకున్నా.. గెలిచినట్లు ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు. టీడీపీ దౌర్జన్యాలను అడ్డుకోవాల్సిన పోలీసులు వారికి పరోక్షంగా.. ప్రత్యక్షంగా సహకరిస్తూ వంతపాడారు. రామగిరి ఎంపీడీఓ కార్యాలయం వద్ద టీడీపీ గూండాలు మీడియా ప్రతినిధులను సైతం అడ్డుకుని వెనక్కుపంపారు. పైగా.. నిబంధనలను తుంగలో తొక్కి పోలీసులు రామగిరి ఎంపీడీఓ కార్యాలయంలోకి వెళ్లడం విమర్శలకు దారి తీస్తోంది.

ఒక్క సీటుతో చక్రం..

కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలుండగా, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఆరు స్థానాలు దక్కించుకోగా, టీడీపీ కేవలం ఒకే ఒక్క స్థానానికి పరిమితమైంది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక టీడీపీ నాయకులు ఎంపీపీ పీఠంపై కన్నేశారు. ఈ నేపథ్యంలోనే వైఎస్సార్ సీపీ ఎంపీటీసీలను భయపెట్టి, ప్రలోభాలకు గురిచేశారు. దీంతో ముగ్గురు టీడీపీ కండువా కప్పుకున్నారు. సోమవారం జరిగిన ఎన్నికను ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు (వైఎస్సార్ సీపీ) బహిష్కరించారు. మిగతా నలుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. టీడీపీ నుంచి గెలుపొందిన ఒకే ఒక్క ఎంపీటీసీ సభ్యుడు (సోమయాజులపల్లి) జయరామిరెడ్డి ఎంపీపీగా సోమశేఖరరెడ్డి పేరును ప్రతిపాదించగా, మలమీదపల్లి ఎంపీటీసీ సభ్యురాలు భారతి బలపరిచారు. దీంతో ఎంపీపీగా సోమశేఖరరెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. కాగా, ఎంపీపీ పదవి ఆఫర్ చేసి ముగ్గురు ఎంపీటీసీలను లాక్కున్న టీడీపీ నేతలు...అందులో కేవలం ఒకరికి మాత్రమే పదవి కట్టబెట్టి.. మిగతా ఇద్దరికీ మొండిచెయ్యి చూపారు.

ఫిరాయింపు ఓట్లతో మున్సిపాలిటీ కైవసం..

కదిరి మున్సిపాలిటీలో 36 వార్డులుండగా... గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 30 స్థానాల్లో విజయఢంకా మోగించింది. టీడీపీ 5 స్థానాలతో సరిపెట్టుకోగా, మరోస్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. దీంతో చైర్మన్‌గా నజీమున్నీసా, వైస్ చైర్మన్లుగా కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో కూటమి సర్కార్ కొలువుదీరగానే టీడీపీ నాయకులు మున్సిపల్ పీఠంపై కన్నేశారు. కేవలం ఐదుగురు సభ్యులతో చైర్మన్ గిరీ కోసం నిసిగ్గురాజకీయానికి తెరతీశారు. బరితెగించి...భయపెట్టి పలువురు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లను తమవైపునకు తిప్పుకుని పచ్చకండువా వేశారు. అవిశ్వాస తీర్మానం ద్వారా వైఎస్సార్ సీపీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్లను దించేశారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ అధ్యక్షతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక నిర్వహించగా... మున్సిపల్ చైర్‌పర్సన్‌గా టీడీపీకి చెందిన దిల్షా దున్నీషా, వైస్ చైర్మన్లుగా 21వార్డు కౌన్సిలర్ సేగు సుధారాణి, 19 వార్డు కౌన్సిలర్ మద్దేపల్లి రాజశేఖర ఆచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో ఆర్డీఓ వీవీఎస్ శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా ఈ అప్రజాస్వామ్య ఎన్నికను నిరసిస్తూ వైఎస్సార్ సీపీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు బహిష్కరించారు.



రామగిరి ఎంపీపీ ఎన్నికలో పాల్గొన్న ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు

రామగిరిలో అభ్యర్థి లేకున్నా..

రామగిరి మండలంలో మొత్తం 10 స్థానాలకు గానూ 9 చోట్ల వైఎస్సార్‌సీపీ గెలిచింది. అందులో ఎంపీపీగా ఉన్న మీనుగ నాగమ్మ ఇటీవల మరణించారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే టీడీపీ తరపున ఎంపీపీగా పోటీ చేసేందుకు మహిళా అభ్యర్థి లేకున్నా.. ప్రలోభాలతో పదవి దక్కించుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత భావించారు. అయితే కోరం లేక ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన ఎంపీపీ ఎన్నిక సోమవారం మళ్లీ నిర్వహించారు. రిజర్వేషన్ ప్రకారం ఎంపీపీ స్థానం మహిళకు కేటాయించడం ... టీడీపీ తరఫున మహిళలెవరూ విజయం సాధించకపోవడంతో టీడీపీ డైలమాలో పడింది. వైఎస్సార్ సీపీ మహిళా ఎంపీటీసీలను భయపెట్టి, పదవులు, డబ్బులు ఆఫర్ చేసి ఎంపీపీ సీటు కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమించింది. అయితే వైఎస్సార్‌సీపీ సభ్యులు ఏ ఒక్కరూ ఎన్నికకు రాలేదు. దీంతో అభ్యర్థి లేరని.. ఎన్నికను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు అధికారి సంజీవయ్య ప్రకటించారు.

రామగిరి వైస్ సర్పంచ్‌పై రౌడీషీటర్ దాడి..

ఎంపీపీ ఎన్నిక జరుగుతున్న సమయంలో రామగిరికి గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ బోయ రామాంజినేయులపై రౌడీషీటర్ శివకుమార్ తన అనుచరులతో కలసి సోమవారం దాడి చేశాడు. టీ తాగేందుకని ఓ హోటల్‌కు వెళ్లగా సమీపంలో ఉన్న 30 మంది టీడీపీ శ్రేణులు ఒక్క సారిగా శివకుమార్ ఆధ్వర్యంలో రామంజినేయులును చుట్టుముట్టారు. ''ఇక్కడ నీకేం పని'' అని ప్రశ్నిస్తూ పిడిగుద్దుల వర్షం కురిపించారు. అయినా పోలీసులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించారు.

పోలీసుల అత్యుత్సాహం..

రామగిరి ఎంపీపీ ఎన్నిక జరిగే సమయంలో పోలీసులు అతిగా వ్యవహరించారు. ఎంపీటీసీ సభ్యులతోపాటు ఎన్నికల అధికారులు, మీడియా సిబ్బందికి మాత్రమే హాలులోకి అనుమతి ఉంది. పోలీసులు సైతం ఎన్నిక గది బయటే విధులు నిర్వర్తించాలి. అయితే ఎన్నికల నియమావళిని అధికారులు తుంగలోతొక్కి ఏకంగా ఎన్నిక జరిగే గదిలోకి ప్రవేశించి వీడియోలు తీయడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాక వివాదాస్పద రామగిరి ఎస్‌ఐ సుధాకర్ యాదవ్ పదే పదే పోలీసులకు సలహాలు, సూచనలిస్తూ హడావుడి చేయడం గమనార్హం. అయినా ఎన్నికల అధికారులు ఎవరూ పట్టించుకోలేదు.



రామగిరి ఎంపీపీ ఎన్నిక జరిగే సమయంలో ఎన్నికల అధికారి ముందే వీడియో తీస్తున్న కానిస్టేబుల్



రామగిరి ఎంపీడీఓ కార్యాలయం ముందు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ముందస్తు మురిపెమేనా?

- జిల్లా వ్యాప్తంగా ముందస్తు వర్షాలు
- సందిగ్ధంలో పడిన రైతులు
- అదనులో వరుణుడు ముఖం చాటేస్తాడేమోనని ఆందోళన
- నేటికీ విత్తన పంపిణీ చేపట్టని కూటమి సర్కార్





పుట్టపర్తి అర్బన్: ముందస్తు 'నైరుతి' ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే చాలా చెరువుల్లో నీరు చేరింది. అయితే ఇప్పటికే ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులను వర్షాలు ఊరిస్తుండగా...సాగుకు ముందుకు సాగలేకపోతున్నారు. కీలకమైన సమయంలో వరుణుడు ముఖం చాటేస్తే పరిస్థితి ఏమిటన్న సందిగ్ధంలో మునిగిపోయారు.

గత ఏడాదీ మురిపించి... ఆపై ముంచేసి

జూన్ సాధారణ జిల్లా వర్షపాతం 66 మి.మీ కాగా, గత ఏడాది ఏకంగా 100 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో రైతన్నలు రెట్టించిన ఉత్సాహంతో విత్తనాలు వేశారు. అయితే ఆ తర్వాత దాదాపు 52 రోజులు చుక్క వర్షం లేదు. దీంతో విత్తనం మొలకెత్తలేదు. రైతులు అప్పులు చేసిన పెట్టిన పెట్టుబడులు నేలపాలయ్యాయి.

తాజా వర్షాలు ఊరిస్తున్నా...

ఖరీఫ్‌లో పంటలు విత్తుకునేందుకు జూన్ 15 నుంచి జూలై ఆఖరు వరకు మంచి అదనుగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఈ సారి ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా చాలా మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. వాస్తవానికి మే నెలలో జిల్లా సాధారణ వర్షపాతం 42.2 మి.మీ వర్షపాతం కాగా, ఇప్పటివరకూ 94 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. ఇంకా వర్షసూచన చెబుతున్నారు. అలాగే కీలకమైన నైరుతీ రుతుపవనాలు ఈ సారి ముందస్తుగానే అంటే ఈనెల 27న కేరళను తాకుతాయని వారం కిందటే భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారికంగా ప్రకటించింది. అలాగే రుతుపవనాలకు అనుకూల వాతావరణం ఉన్నందు ఇంకా ముందుగానే అంటే 24న కేరళను తాకవచ్చని తాజాగా అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఈ నెలాఖరుకు జిల్లాలోకి రుతుపవనాలు ప్రవేశించే పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఖరీఫ్ సాగుపై రైతుల్లో అయోమయం నెలకొంది. తాజా వర్షాలతో రైతులు సాగుకు సిద్ధంగా ఉన్నా...గత ఏడాది పరిస్థితి గుర్తు తెచ్చుకుని సందిగ్ధంలో పడిపోయారు. ఇక ఈ వర్షాలకే విత్తు వేసేందుకు కొందరు రైతులు ఉత్సాహంగా ఉన్నా ప్రభుత్వం నేటికీ విత్తన పంపిణీపై దృష్టి సారించలేదు. పోనీ మార్కెట్‌లో విత్తనం కొని వేద్దామంటే ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేస్తే పరిస్థితి ఏమిటని రైతుల మనసులను తొలుస్తోంది.

29 మండలాల పరిధిలో వర్షం..

ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకూ జిలాల్లోని 29 మండలాల పరిధిలో వర్షం కురిసింది. అత్యధికంగా గుడిబండల మండలంలో 60 మి.మీ వర్షపాతం నమోదైంది. తనకల్లు 50.6, నల్లచెరువు 45.4, తలుపుల 28.2, నల్లమాడ 19.8, మడకశిర 19.6, రొళ్ల 18.2, అమడగూరు 17.6, అమరాపురం 15.6, ముదిగుబ్బ 14.6, అగళి 14.4, గాండ్లపెంట 13, గోరంట్ల 12.2, రొద్దం 10.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లోనూ 10.6 మి.మీ నుంచి 1.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు చెప్పారు. రానున్న రెండు రోజులూ ఉరుములు, మెరుపులు, భారీ గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు. ఇప్పటికే అధికారులు జిల్లాలో ఎల్లో అలెర్ట్ ప్రకటించారు.

వినతుల వెల్లువ

- పీజీఆర్ఎస్‌కు 206 అర్జీలు
- సమస్యలు చెప్పుకునేందుకు కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు
- అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

ప్రశాంతి నిలయం: కూటమి ప్రభుత్వం కొలువుదీరాక స్థానిక సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారు. సచివాలయ వ్యవస్థనూ నిర్వీర్యం చేయగా ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. గ్రామ, మండల స్థాయిలో అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో సమస్యలు తీర్చాలంటే ఏకంగా కలెక్టరేట్ వరకూ వస్తున్నారు. తాజాగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వివిధ సమస్యలపై 206 అర్జీలు అందాయి. అర్జీలు స్వీకరించిన కలెక్టర్ చేతన్ వాటిని పరిష్కరించాలని ఆయా శాఖలకు పంపారు. అనంతరం ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. పింఛన్ మంజూరు, ఇంటి పట్టా కోసం కూడా ప్రజలు కలెక్టరేట్‌కు వస్తున్నారంటే గ్రామ, మండల స్థాయిలో అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. వెంటనే పద్ధతి మార్చుకుని ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంపై డీఆర్‌ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటండి

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటాలని, అందుకు అవసరమైన మొక్కల జాబితాను అటవీ శాఖ అధికారులను అందజేయాలన్నారు. 'స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర' అమలులో విద్యా శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, పంచాయతీ రాజ్ శాఖల పరిధిలోని పనుల పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, పశుసంవర్ధక శాఖ జేడీ శుభదాస్, సెరికల్చర్ జేడీ పద్మావతి, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, సీపీఓ విజయ్ కుమార్, ఎల్‌డీఎం రమణకుమార్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డీఎంహెచ్‌ఓ ఫైరోజా బేగం, డీఎఫ్‌ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకట నారాయణ, డీపీఓ సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోని సహాని, గ్రామ/వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో ఆరుగురి అరెస్టు

- వివరాలు వెల్లడించిన రూరల్ డీఎస్పీ వెంకటేశులు

రాప్తాడు: రైతు దంపతుల హత్య కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. రాప్తాడు పీఎస్‌లో సోమవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు వెల్లడించారు. ఈ నెల 17న రాప్తాడు మండలం గొల్లపల్లికి చెందిన రైతు చిగిచెర్ల నారాయణ రెడ్డి, ముత్యాలమ్మ దంపతులపై టీడీపీ కార్యకర్తలు వేటకొడవళ్లు, కట్టెలతో దాడి చేసి హతమార్చిన విషయం తెలిసిందే.

భూ వివాదమే కారణం..

గంగలకుంట రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 78–3లో 6.20 ఎకరాల భూమిని ఎకరాకు రూ.56.50 లక్షల చొప్పున కొనుగోలు చేసేలా రాప్తాడుకు చెందిన నీరుగంటి పుల్లమ్మ, అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరుకు చెందిన నాగలక్ష్మమ్మ, బత్తలపల్లి మండలం పోట్లమర్రికి చెందిన వెంకటలక్ష్మికి రూ.79 లక్షలు చెల్లించి రాప్తాడుకు చెందిన పామల్ల ధనుంజయ, పామల్ల కొండప్ప, పామల్ల ఇంద్రశేఖర్, గోనిపట్ల శీన, పామల్ల పండయ్య, గొల్లపల్లి జగదీష్, లక్ష్మీనారాయణ, నంద కుమార్, బుల్లే నగేష్ 2024 సెప్టెంబర్‌లో అగ్రిమెంట్ చేసుకున్నారు. హతుడు చిగిచెర్ల నారాయణ రెడ్డి తండ్రి చిగిచెర్ల నారాయణరెడ్డి నుంచి 1997లో ఎకరా రూ.15 వేల చొప్పున మొత్తం రూ.93 వేలతో కొనుగోలు అగ్రిమెంట్‌ను పుల్లమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మమ్మ రాయించుకున్నారు. అయితే చిగిచెర్ల నారాయణరెడ్డి రిజిస్ట్రేషన్ చేయించకుండా ఉండడంతో ముగ్గురు మహిళలు కోర్టులో దావా వేశారు. 2012లో కోర్టులో ముగ్గురు మహిళల పక్షాన డిక్రీ చేస్తూ వాళ్ల పేరుపై కోర్టు రిజిస్ట్రేషన్ చేయించింది. అనంతరం ఇదే భూమిని చిగిచెర్ల నారాయణ రెడ్డి తన బావ ఓబిరెడ్డి ద్వారా అతని భార్య నారాయణమ్మకు చెందుతుందని కోర్టులో దావా వేయించాడు. ఈ వివాదంపై 2022లో ముగ్గురు మహిళలకు భూమి చెందుతుందని కోర్టు తీర్పు వెలువరించగా.. దీన్ని సవాల్ చేస్తూ నారాయణ రెడ్డి అదే ఏడాది ఫ్యామిలీ కోర్టులో అప్పీలు దాఖలు చేశాడు. ప్రస్తుతం ఆ భూమిలో నారాయణరెడ్డి దానిమ్మ చెట్లు సాగుచేస్తున్నాడు. ఈ క్రమంలో భూమిని తమ పేరుపై మ్యుటేషన్ చేయాలని ముగ్గురు మహిళలు ఈ ఏడాది హైకోర్టులో పిల్ వేయగా.. సరైన నిర్ణయం తీసుకోవాలంటూ ఆర్డీఓకు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

వివాదం కొలిక్కి రాకనే....

వివాదం కొలిక్కి రాకనే ముగ్గురు మహిళల నుంచి భూమిని కొనుగోలు చేసిన వారు నెల రోజుల క్రితం మళ్లీ సదరు మహిళలకు రూ.1.01 కోట్లు చెల్లించారు. ఈ నేపథ్యంలోనే ఆర్డీఓ సిఫారసుల మేరకు సదరు భూమిని ఆన్‌లైన్‌లో నారాయణరెడ్డి పేరు తొలగించి ముగ్గురు మహిళల పేరు ఎక్కించాలని గత నెల 29న డీఆర్‌ఓ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ నారాయణరెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. అయితే డీఆర్‌ఓ ఆదేశాల మేరకు గత నెల 14న నీరుగంటి పుల్లమ్మ పేరును రాప్తాడు తహసీల్దార్ ఆన్‌లైన్‌లో ఎక్కించారు. 16న పామల్ల ధనుంజయ, పామల్ల కొండప్ప, గోనిపట్ల శీన, పామల్ల పండయ్య, హనుమంతరెడ్డి, బాల నరసింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, పుల్లమ్మ, నాగలక్ష్మమ్మ, దండు నరేంద్ర, గొల్లపల్లి జగదీష్, గంగలకుంట లక్ష్మీనారాయణ, బుల్లె నగేష్ సదరు పొలం దగ్గరికి వెళ్లి నారాయణరెడ్డి, ఆయన భార్య ముత్యాలమ్మను భూమిలోకి కాలు పెడితే చంపేస్తామంటూ బెదిరించారు. ఈ నెల 17న ఉదయం 9.30 గంటలకు జేసీబీతో పొలంలో దానిమ్మ చెట్లను తొలగిస్తుండగా నారాయణరెడ్డి, ముత్యాలమ్మ, వారి కుమారుడు ప్రదీప్‌కుమార్ రెడ్డి, బావమరిది ప్రతాప్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి తదితరులు అక్కడకెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న వేటకొడవళ్లు, కట్టెలతో ముత్యాలమ్మ, నారాయణరెడ్డిపై విచక్షణారహితంగా దాడికి తెగబడడంతో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన నారాయణ రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రతాప్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పక్కా ఆధారాలతో సోమవారం గంగలకుంట క్రాస్ వద్ద పామల్ల ధనుంజయ, ఇంద్రశేఖర్, నిరంజన్‌రెడ్డి, దండు నరేంద్ర, బుడగ లక్ష్మీనారాయణ, కందుకూరుకు చెందిన దయ్యం హనుమంతరెడ్డిని అరెస్ట్ చేశారు.





నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు, (ఇన్‌సెట్) హత్యకు ఉపయోగించిన వేటకొడవళ్లు, కట్టెలు

క్లుప్తంగా

డ్రైఫ్రూట్స్ అలంకరణలో నెట్టికంటుడు



డ్రైఫ్రూట్స్ అలంకరణలో దర్శనమిస్తున్న నెట్టికంటుడు

గుంతకల్లు రూరల్: హనుమజ్జయంతి ఉత్స వాల్లో భాగంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామిని రెండో రోజు డ్రైఫ్రూట్స్‌తో అలంకరిం చారు. సోమవారం వేకువజామునే ఆలయంలో మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు నిర్వహిం చారు. సాయంత్రం 6 గంటలకు ఉత్సవ మూర్తిని ఆలయ ముఖ మంటపంలో కొలువుదీర్చి తమల పాకులతో లక్షార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.వాణి, అనువంశిక ధర్మకర్త సుగు ణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా సప్లమెంటరీ పరీక్షలు



ఎనుములపల్లి పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న చీఫ్ అశ్వత్థరెడ్డి

పుట్టపర్తి: పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా, తొలి రోజు తెలుగు పరీక్ష సజావుగా జరిగినట్లు డీఈఓ కృ ష్ణప్ప తెలిపారు. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రా లలో తొలి రోజు 1,554 మంది పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా 1,135 మంది హాజర య్యారన్నారు.

నకిలీ అక్రిడిటేషన్ వ్యవహారంలో వ్యక్తి అరెస్ట్

అనంతపురం: జిల్లా కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ అక్రిడిటేషన్‌లు సృష్టించిన వ్యవహా రంలో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు అనంత పురం వన్‌టౌన్ సీఐ వి.రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. ప్రజాబలం పేరుతో యూట్యూబ్ చానల్ నడిపే చందులాల్‌నాయక్, మన్నల దేవరాజు ఇద్దరూ కలిసి నకిలీ అక్రిడిటేషన్లు సిద్ధం చేసుకుని వాటిపై జిల్లా కలెక్టర్ డిజిటల్ సంతకాన్ని ఫోర్జరీ చేసి అసలు అక్రిడిటేషన్ కార్డుగా చలామణి చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లి అక్కడ పనిచేసే ఉద్యోగు లను బెదిరిస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతు న్నట్లుగా తెలుసుకున్న డీఐపీఆర్ఓ గురుస్వా మిశెట్టి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టారు. సోమవారం మన్నల దేవరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న చం దులాల్‌నాయక్ కోసం గాలిస్తున్నారు.

కూలీల కొరత..

అన్నదాతలకు వ్యథ

- వ్యవసాయేతర పనుల్లో కూలీలు బిజీ
- పంట సీజన్‌లో తప్పని ఇబ్బందులు
- భారీగా పెరుగుతున్న పెట్టుబడులు
- 'ఉపాధి' అనుసంధానంతోనే వ్యవసాయం మనుగడ

తలుపుల: వ్యవసాయ రంగాన్ని రోజురోజుకూ కూలీల కొరత వేధిస్తున్నది. సేద్యంలో రైతులపై పెట్టుబడుల భారం పెరిగిపోతోంది. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు బహుళ ప్రయోజనాలే లక్ష్యంగా పొలం పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసం ధానించాలన్న నీతి ఆయోగ్ ఆలోచన ఎనిమిదేండ్లు అవుతున్నా నేటికీ ఆచరణకు నోచుకోలేక పోతోంది. దీంతో కూలీల కొరత కారణంగా పంటల సాగు వ్యయం పెరిగి.. వ్యవసాయం భారమవుతోంది.

కూలీల కొరత తీవ్రం..

కూలీలు ఎక్కువగా ఉపాధి పనులకు పోతుండడం తో వ్యవసాయ పనుల్లో పాలుపంచుకునే వారి సం ఖ్య క్రమంగా తగ్గుతోంది. దీంతో వ్యవసాయ పనులు సకాలంలో పూర్తి చేయలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 2,69,152 హెక్టార్లలో సాగు భూమి ఉండగా... వేరుశనగ, వరి, మొక్కజొన్న, మిరప,బొప్పాయి, కర్బూజా, టమాటా తదితర పం టలు సాగుచేస్తున్నారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుకు ఎకరాకు రూ.25 వేలు ఖర్చు అవుతుం ది. అలాగే మొక్కజొన్న, మిరప, వేరుశనగ తదితర



వరి నాట్లు వేస్తున్న కూలీలు (ఫైల్)

పంటలకూ అంతే మొత్తంలో పెట్టుబడులు అవసర మవుతాయని రైతులు అంటున్నారు. వ్యవసాయ పనులకు వచ్చే వారికి భోజనంతో పాటు రోజుకి ఒక్కొక్కరికి రూ.600 చెల్లిస్తామన్నా.. కూలీలు లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఉపాధి హామీ పథకం పనుల వైపే కూలీలు మొగ్గు చూపుతుండడంతో వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతోంది. ఇలాంటి తరుణంలో ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే కూలీల కొరత తీరడంతో పాటు రైతులకు ఆర్థిక ప్రయోజనాలూ చేకూరుతాయని మేధావులు అంటు న్నారు. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని రైతులూ కోరుతున్నారు.

జిల్లా సమాచారం...

జిల్లాలో సాగుభూముల విస్తీర్ణం : **2,69,152** హెక్టార్లు

ప్రధానంగా సాగు చేసే పంటలు : వేరుశనగ, వరి, మామిడి, ఉలవ, టమాట తదితర పంటలు

ఉపాధి కూలీల సంఖ్య : **55,857**

రైతులను ఆదుకోవాలి



రూ.వేలల్లో పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేస్తున్నాం. పంట చేతికి వచ్చే సమ యంలో కూలీల కొరతతో డిమాండ్ పెరిగి పెట్టుబడులు కూడా చేతికి అం దని పరిస్థితి. దీనికి తోడు అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో పంట నష్టాలు తప్పడం లేదు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలి.

– ఫణికుమార్‌రెడ్డి, మాదికవాండ్లపల్లి

ఎదురు చూస్తున్నాం



పెరిగిన పెట్టుబడులతో వ్యవ సాయం చేయడం చాలా కష్టం గా మారింది. లాభాల సంగతి అటు ఉంచితే.. ఒక్కోసారి పెట్టుబడులు కూడా చేతికి అం దడం లేదు. ఉపాధి హామీ పథ కాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే రైతు లకు కొంత వరకు మేలు జరుగుతుంది. దీని కోసం ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నాం.

– రెడ్డెప్ప, ఎనమలదొడ్డివారిపల్లి

ఖర్చులు తగ్గుతాయి



ఉపాధి హామీ పథ కాన్ని వ్యవసాయా నికి అనుసంధానం చేయడం ద్వారా కూలీలకు రవాణా ఖర్చులు లేకుండా స్థానికంగానే పనులు కల్పించవచ్చు. రైతుల ఖర్చులు తగ్గుతాయి.

– వేమనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకుడు, పుట్టపర్తి

వ్యవసాయానికి ఊతం



ఉపాధి హామీ పథకాన్ని వ్యవసా యానికి అనుసం ధానం చేస్తే రైతు లకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. వలసలు పోకుండా ఎక్కడికక్కడ పనుల కల్పనతో కూలీలకూ ప్రయోజనం చేకూరుతుంది.

– సిద్దయ్య, కార్మిక నేత, తలుపుల

కోర్టు తీర్పును అమలు చేయండి

- మత్స్యకార సహకార సంఘం సభ్యుల వినతి

పుట్టపర్తి అర్బన్: కోర్టు తీర్పును అమలు చేసి తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్, ఎస్పీని వెంగళమ్మచె రువు మత్స్యకార సహకార సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు కోర్టు తీర్పు నకళ్లను సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వేర్వేరుగా కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్నను కలసి అంద జేసి, మాట్లాడారు. సంఘంలో మొత్తం 41 మంది సభ్యులు ఉండగా తమ గ్రామానికి చెందిన చెరువులో చేపలు పట్టనీయకుండా టీడీపీకి చెందిన సభ్యులు అడ్డుకున్నారని, దీంతో కేవలం 25 మంది మాత్రమే చేపలను పడుతూ లబ్ధి పొందుతున్నారని పేర్కొ న్నారు. ఏడాది కాలంగా మత్స్యకార సహకార సం ఘం అధికారులకు, పుట్టపర్తి రూరల్ పోలీసులకు విన్నవించినా తమకు న్యాయం జరగలేదన్నారు. వది లిన చేపలను పట్టుకోనీయకుండా అడ్డుకోవడంతో మిగిలిన 16 మంది సభ్యులు హైకోర్టును ఆశ్రయించ డంతో చేపలు పట్టేందుకు హక్కు కల్పిస్తూ న్యాయ మూర్తి ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు చేపలు పట్టేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

పాఠశాల ప్రహరీ కూల్చివేత



టీడీపీ మద్దతుదారులు కూల్చివేసిన పాఠశాల ప్రహరీ

గోరంట్ల: స్థానిక ఆస్పత్రిలో సమీపంలోని ప్రాథ మిక పాఠశాల ప్రహరీని టీడీపీ మద్దతుదారులు శివప్ప, బాలచందర్ ఆదివారం జేసీబీలను ఏర్పాటు చేసి కూల్చివేశారు. పాఠశాల ఎదుట శివప్ప, బాలచందర్ పక్కా గృహాలు నిర్మిం చుకున్నారు. ఈ క్రమంలో తమ సొంత స్థలంలో ప్రహరీ నిర్మించారంటూ దాదాపు 50 మీటర్లకు పైగా గోడను నేలమట్టంచేశారు. సోమవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న ప్రధానోపాధ్యా యుడు విద్యాసాగర్ విషయాన్ని గుర్తించి ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై తహసీల్దార్ మారుతీ ప్రసాద్‌ను వివరణ కోరగా... పట్టా స్థలం లో కొంత మేర ఆక్రమించి పాఠశాల ప్రహరీ నిర్మిం చారని, దీనిని తొలగించాలని ఇటీవల కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో బాలచందర్ ఫిర్యాదు చేశారన్నారు. సర్వే చేసిన తర్వాత పాఠశాల హద్దు మేరకు నూత నంగా ప్రహరీ నిర్మించిన తర్వాత పాత గోడను తొలగించి ఇస్తామని ఫిర్యాదుదారుకు తెలిపామ న్నారు. ఈ లోపు శివప్ప, బాలచందర్ ఏకంగా 50 మీటర్ల ప్రహరీని తొలగించారని, దీనిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఉన్నతాధికారులు వేధిస్తున్నారు

- న్యాయం చేయాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వేడుకోలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- 'స్పందన' కార్యక్రమంలో ఎస్పీకి వినతి

పుట్టపర్తి టౌన్: పైస్థాయి ఉద్యోగుల వేధింపులు తాళలేకపోతున్నానంటూ ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కన్నీటి పర్యంతమైంది. వేధింపుల నుంచి తనను కాపాడాలంటూ సోమవారం జిల్లా పోలీసుల కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ రత్నను కలసి విన్నవించుకుంది. వివరాలు... లేపాక్షి మండలం కల్లూరు గ్రామానికి చెందిన ప్రభావతి హిందూపు రంలోని ఆర్టీసీ డిపోలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ కావడంతో అదే డిపోలో పని చేస్తున్న ఉద్యోగులు డి.వి.నారాయణ, భరత్‌కు మార్‌రెడ్డి, జీవీ రమణ తరచూ ఆమెను లైగింక వేధింపులకు గురి చేస్తూ వస్తున్నారు. వారి కోరిక తీర్చకపోవడంతో ఉద్యోగ పరంగా ఇబ్బందులు పెట్టసాగారు. ఈ విషయంపై గతంలో హిందూ పురం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. విచారణ పేరుతో కాల యాపన చేసిన పోలీసులు ఎమ్మెల్యే బాలకృష్ణ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రత్న

పీఏల ఒత్తిళ్లకు తలొగ్గి కేసు నమోదు చేయకుం డా నిర్లక్ష్యం వహిస్తూ వచ్చారు. చివరకు వేధిం పులు తారాస్థాయికి చేరుకోవడంతో తనను కాపా డాలంటూ బాధితురాలు సోమవారం ఎస్పీని కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందిం చిన ఎస్పీ రత్న వెంటనే హిందూపురం డీఎస్పీకి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై 70 వినతులు అందాయి. ఎస్పీ రత్న స్వయంగా వినతులు స్వీకరించి.. బాధితులతో మాట్లాడారు. సమస్య తీవ్రత తెలుసుకుని చట్టపరిధిలోని అంశాలకు తక్షణ పరిష్కారం చూపాలని సంబం ధిత ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ విజయకుమార్, లీగల్ అడ్వైజర్ సాయినా థరెడ్డి, సీఐ సురేష్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

మడకశిర: చోరీ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక అప్‌గ్రేడ్ పీఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో నిందితుల వివరాలను సీఐ నగేష్ వెల్లడిం చారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న మడకశిర మం డలం గోవిందాపురం బస్టాండ్ వద్ద ఓ మహిళ పావగడ వెళ్లడానికి బస్సు కోసం వేచి ఉన్న సమ యంలో మడకశిర మండలం టీడీపల్లికి చెందిన అశోక్‌కుమార్ ద్విచక్ర వాహనంలో అక్కడకు చేరుకుని ఆమెతో మాటలు కలిపాడు. ప్రస్తుతం పావగడకు బస్సు లేదని, తాను కూడా పావగడకు వెళుతున్నానని నమ్మబలికి తన ద్విచక్ర వాహనం పై పిలుచుకెళ్లాడు. ఆమిదాలగొంది సమీపంలోని కనుమ మారెమ్మ ఆలయం క్రాస్ వద్దకు చేరుకో గానే పావగడకు వెళ్లకుండా కొండ ప్రాంతంలోకి వాహనాన్ని మళ్లించాడు. నిర్జన ప్రదేశంలో కత్తితో ఆమెను బెదిరించి బంగారు గుండు కమ్మలు, తాళి బొట్టు, లక్ష్మీబొట్టు, బంగారు పూసల దండను లాక్కొని ఉడాయించాడు. ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పక్కా ఆధారాలతో అశోక్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో చోరీని అంగీకరిం చాడు. బంగారు ఆభరణాలను మడకశిర మం డలం హెచ్‌ఆర్ పాళ్యం గ్రామానికి చెందిన నాగల క్ష్మి, మల్లికార్జునకు ఇచ్చినట్లుగా పేర్కొనడంతో సోమవారం అశోక్‌కుమార్‌తో పాటు నాగలక్ష్మి, మల్లికార్జునను అరెస్ట్ చేసి, వారి నుంచి బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు.

ఘనంగా చక్రస్నానం

ఉరవకొండరూరల్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన పెన్నోహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం శయనోత్సవం,ధ్వజారో హణం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఉదయం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, మహామంగళహారతులు పూజలు చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులకు చక్రస్నానాలు చేయించారు. అనంతరం అర్చకులు వసంతాలు చల్లుకుని, ప్రత్యేకంగా అలంక రించిన ఊయలపై ఉంచి శయనోత్సవం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఈఓ రమేష్‌బాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

యువకుడి బలవన్మరణం

గోరంట్ల: మండలంలోని బూచేపల్లికి చెందిన చరణ్ (25) ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు నెలల క్రితం సొంతూరిలోనే వివాహం చేసుకున్న చరణ్... కుటుంబకలహాలతో విసుగు చెంది ఆదివారం రాత్రి పొద్దుయిన తర్వాత గ్రామంలోని నీటి ట్యాం క్ సమీపంలో ఉన్న చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, చరణ్ గతంలో వలంటీర్‌గా బూచేపల్లి గ్రామంలో పనిచేశారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

రైలు కిందపడి వృద్ధురాలు..

హిందూపురం: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆంజినమ్మ(69) సోమవారం సాయంత్రం ఆర్టీఓ కార్యాలయం సమీపంలో రైలు కిందపడి ఆత్మ హత్య చేసుకుంది. ఈ మేరకు రైల్వే ఎస్ఐ సజ్జప్ప తెలిపారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమెకు కుటుంబసభ్యులు చికిత్స చేయి స్తున్నారు. నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా ప్రాథమిక విచార ణలో నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

మృతుని ఆచూకీ లభ్యం

ధర్మవరం అర్బన్: స్థానిక లక్ష్మీచెన్నకేశవపురం సమీపంలోని కురుబ కల్యాణమంటపం వెనుక ఉన్న పట్టాలపై ఆదివారం రైలు కిందపడి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలి సిందే. మృతుడిని ధర్మవరంలోని సిద్దయ్యగుట్టకు చెం దిన శ్రీనివాసులు (63)గా గుర్తించినట్లు జీఆర్పీ హెచ్‌సీ ఎర్రిస్వామి సోమవారం వెల్లడించారు. బార్బర్ వృత్తితో జీవనం సాగిస్తున్న శ్రీనివాసులు కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నా తరచూ అనారోగ్యం వెన్నాడుతుండ డంతో జీవితంపై విరక్తితో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. మృతుడి భార్య అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

వ్యక్తి దుర్మరణం



ఆంజనేయులు(ఫైల్)

బత్తలపల్లి: ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఆటో నడుపు తున్న వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు.. ముదిగుబ్బకు చెందిన మట్రా ఆం జనేయులు (59), అలివేలమ్మ దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. దంపతులు ఆటోలో గ్రామాలు తిరుగుతూ తెల్లగడ్డలు విక్రయం ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం ధర్మవరం సంత కావడంతో తెల్లవారుజామునే ముది గుబ్బ నుంచి ధర్మవరానికి ఆటోలో బయలుదేరారు. బత్తలపల్లి మండలం వేల్పుమడుగు క్రాస్ దాటిన తర్వాత వెనుక నుంచి వేగంగా బండల లోడుతో దూసుకువచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. ఘటనలో తలకు తీవ్ర గాయమై ఆంజనే యులు అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న అలివేలమ్మను అటుగా వచ్చిన వారు గుర్తించి వెంటనే ఆర్డీటీ ఆస్పత్రికి తర లించారు. ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జయింది. అలివేలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి



మహేష్ (ఫైల్)

బెళుగుప్ప: వాహనం ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ యువకుడు మృతి చెం దాడు. పోలీసులు తెలిపిన మేరకు... కూడేరుకు చెందిన మహేష్(21), తన మిత్రుడు కాలువపల్లి తండా గ్రామానికి చెందిన భానుప్రకాష్ నాయ క్‌తో కలసి ద్విచక్ర వాహనంపై సోమవారం రాత్రి కాలువపల్లికి బయలుదేరాడు. మానిరేవు సమీపం లో ప్రయాణిస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ అటుగా వెళుతున్న వారు వెంటనే అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మహేష్ మృతిచెందినట్లుగా నిర్ధారించారు. భానుప్రకాష్ నాయక్ పరిస్థితి విషమంగా ఉంది. ఘటనపై కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

లేగదూడకు ఆపరేషన్

అనంతపురం అగ్రికల్చర్: ముం దరి కాళ్లు ముడుచుకుపోయి పుట్టిన లేగదూడకు పశుశాఖ ఏడీ డాక్టర్ పద్మనాభం బృందం ఆప రేషన్ చేసి బాగు చేశారు. గార్లదిన్నె మండలం మర్తాడుకు చెందిన రైతు చాకలి రామాంజనేయులుకు చెందిన పాడి ఆవుకు నాలుగు రోజుల కిందట దూడ పుట్టింది. పుట్టుకతోనే దూడ ముందరి కాళ్లు ముడుచుకుపోయి నడవడానికి ఇబ్బంది పడటంతో రైతు గార్ల దిన్నె పశువైద్యులను సంప్రదిం చాడు. అక్కడి నుంచి శింగనమల పశువైద్యశాల ఏడీ డాక్టర్ పద్మనాభంకు రెఫర్ చేయడంతో.. దూడను అనంతపురం సాయినగర్‌లో ఉన్న పశువైద్యశాలకు తీసుకువచ్చారు. చిన్నపాటి ఆపరేషన్‌తో దూడ ముందరి కాళ్లను సరిచేశారు. దూడకు అవ సరమైన ఫ్లూయిడ్స్, యాంటీబయాటిక్స్, అనాల్జెజిక్స్ అందజేశారు. పుట్టకతోనే జన్యులోపాల కారణంగా కాలికి సంబంధించి ఫ్లెక్సర్ టెండన్స్ కనెక్ట్ కావడం వల్ల ఇలా జరుగుతుంటాయని వైద్యులు తెలిపారు.



దూడ ముందరి కాళ్లకు ఆపరేషన్ చేసిన దృశ్యం

వైభవంగా వసంతోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వసంతోత్సవం నిర్వహిం చారు. శ్రీవారు పదోరోజు మయూర వాహనం పై దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, వసంతోత్సవం, కంకణ విస ర్జన, చక్రస్నానం, మహ మంగళహారతి తదితర పూజలు చేశారు. ఉదయం ఆలయం వద్ద నుంచి లక్ష్మీబజారు వరకు వసంతోత్సవం నిర్వహిం చారు. అనంతరం సాయంత్రం మయూర వాహనంపై దేవేరులతో శ్రీవారిని ప్రత్యేక రథం పై ఆశీనులు చేసి పురవీధుల్లో ఊరేగించారు. విశ్వ హిందూ పరిషత్, రజక సంఘం, హరిజన, మాల, హట్కారి కెత్తర సంఘం సభ్యుల ఆధ్వ ర్యంలో మయూర వాహన సేవ కొనసాగింది. చివరి రోజు మంగళవారం సప్తప్రాకారోత్సవం, శయనోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని ఈఓ నరసింహారెడ్డి తెలిపారు.



మయూర వాహనంపై ఊరేగిన వేంకటరమస్వామి

కోల్డ్‌స్టోరేజ్‌లో కుళ్లిన బ్యాడిగ మిర్చి

కూడేరు: కర్ణాటక రాష్ట్రం బ్యాడిగికి చెందిన కోల్డ్‌స్టో రేజ్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో రైతు మల్లికార్జున నష్టపోయాడు. ఇప్పేరుకు చెందిన రైతు మల్లి కార్జున సోమవారం విలేకరులతో మాట్లాడారు. 11 ఎకరాల్లో రూ.11 లక్షలు పెట్టుబడి పెట్టి బ్యాడిగ మిర్చి సాగు చేశానన్నారు. మార్కెట్లో గిట్టుబాటు ధర లేక ఏప్రిల్ నెలలో బ్యాడిగిలో కోల్డ్ స్టోరేజ్‌లో 60 క్వింటాళ్ల మిర్చిని నిల్వ ఉం చానన్నాడు. క్వింటా రూ.15 వేలు వరకు ధర ఉం డడంతో రెండు రోజులు క్రితం కోల్డ్ స్టోరేజ్‌కు వెళ్లి విక్రయించేందుకు వెళ్తే నిల్వ ఉంచిన మిర్చి కుళ్లి పోయిందన్నారు. సరుకు నాణ్యతగా లేకపోవడం తో క్వింటా రూ.4 వేలుతో వ్యాపారులు అడు గుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. రూ.9 లక్షలు వరకు వచ్చేదని, కోల్డ్‌స్టోరేజ్ నిర్వా హకుల నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోయానని రైతు వాపోయాడు.



కుళ్లిపోయిన బ్యాడిగ మిర్చి

వ్యభిచార గృహంపై దాడి

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మం డలం నందమూరి నగర్ నగర్ వెనుక వైపు సీవీ రామన్ కళాశాల సమీంలో నిర్వహిస్తున్న వ్యభి చార గృహంపై రూరల్ పోలీసులు సోమవారం దాడి చేశారు. నిర్వాహకులు షహనాజ్, షేక్ హసీనా.. వివిధ ప్రాంతాల నుంచి మహిళలను పిలిపించి వ్యభిచారం నిర్వహించే వారు. పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి, నిర్వాహ కులతో పాటు ఒక విటుడు, ముగ్గురు యువతు లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. వీరికి సీఐ శేఖర్ కౌన్సెలింగ్ ఇచ్చారు.

పాపంపేటలో మహిళ ఆత్మహత్య

రాప్తాడు రూరల్: అనంతపురం రూరల్ మం డలం పాపంపేటకు చెందిన లక్ష్మీదేవి (45) సోమవారం ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త కుళ్లాయప్ప గతంలోనే చనిపోయాడు. కుమా రుడు రామాంజనేయులు ఆటోమొబైల్స్‌లో పని చేస్తున్నాడు. కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీదేవి సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో చోటు

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన పలువు రికి పార్టీ అనుబంధ విభాగాల్లో చోటు దక్కింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఉత్త ర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఐటీ వింగ్ సెక్రెటరీగా కదిరి నియోజకవర్గానికి చెందిన పూల ప్రవీణ్‌కుమా ర్‌రెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ సెక్రెటరీగా హిం దూపురం నియోజక వర్గానికి చెందిన అక్కంపల్లి నాగేంద్రకుమార్‌ను నియమించారు.

పాఠశాలపై కూలిన చెట్టు



సోమందేపల్లి: మండలంలోని వెలిదడకల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలపై చెట్టు కూలింది. ఆది వారం రాత్రి భారీ వర్షంతో పాటు గాలులు బలంగా వీచడంతో చెట్టు ఒక్కసారిగా విరిగిపడింది. అయితే ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. చెట్టు పడడంతో పాఠశాల భవనం పాక్షికం గా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.